క్లుప్తంగా

నిత్యావసర సరుకులు పంపిణీ



దాచేపల్లి : మండలంలోని పొందుగల గ్రామంలో నిరుపేద ముస్లింలకు ఆదివారం రాత్రి నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ షేక్ ఇమామ్‌వలి ఆధ్వర్యంలో 50 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు 25 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు, నగదు అందించారు. మరో 150 మందికి జానీమాజ్‌లు బహూకరించారు. అనంతరం రంజాన్ సందర్భంగా వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇమామ్‌వలి మాట్లాడుతూ ముస్లింలకు రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైందని, నిరుపేద ముస్లింలు ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడకుండా ఉండకూడదనే ఉద్దేశంతో నిత్యావసర సరుకులు అందించామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిల స్ఫూర్తితో తాను ఈ కార్యక్రమం చేపట్టానని, భవిష్యత్‌లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కొప్పుల సాంబయ్య, పార్టీ మండల కన్వీనర్ కోట కృష్ణ, ఇండియా సిమెంట్స్ ప్రతినిధి సుధీర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ తండా అబ్దుల్‌సత్తార్, మాజీ సర్పంచ్ తండా బడేసా, స్థానిక పార్టీ నాయకులు ఆవుల సైదులు, తండా జిలానీ, తండా రసూల్, తండా జానీ, తండా సైదా, ముడి విక్టర్‌పాల్, తండా బడేసైదులు పాల్గొన్నారు.

సుగాలి కాలనీలో ఫ్లాగ్ మార్చ్



సత్తెనపల్లి: పట్టణంలోని సుగాలి కాలనీలో సోమవారం స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. హెడ్ కానిస్టేబుళ్లు శంకర్, ఉదయ్‌చంద్ర, సిబ్బంది పాల్గొన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

ముస్లింల అభివృద్ధికి కృషి చేసింది వైఎస్సార్, జగన్‌లు

నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ పీఆర్కే



ముస్లింల ఆత్మీయ సమావేశంలో నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్, ప్రభుత్వ విప్ పీఆర్కే తదితరులు

మాచర్ల: దేశ చరిత్రలోనే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించి వారి జీవితాలలో వెలుగులు నింపిన గొప్ప మనిషని, ఆయన బాటలోనే నడుస్తూ ముస్లింల సంక్షేమమే తన ధ్యేయమంటూ ముందుకెళ్తున్న జగన్ మోహన్‌రెడ్డి ముస్లింల పక్షపాతి అని వైఎస్సార్‌సీపీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కొమ్మారెడ్డి చలమారెడ్డిలు అన్నారు. ఆదివారం రాత్రి రామా టాకీస్ ప్రాంతంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో ముస్లిం పెద్దలు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర భవిష్యత్ బాగుండాలంటే అందరూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి జేజేలు పలకాలన్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు నియోజకవర్గం ప్రాంతంలో ఉన్న వివిధ సమస్యలను వారి దృష్టికి తీసుకురాగా అధికారంలోకి వచ్చాక తప్పనిసరిగా సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్క ముస్లిం రాష్ట్రంలో జరుగుతున్న తీరును గమనించి ముస్లింల పక్షపాతి అయిన జగన్‌కు మద్దతు పలకాలని కోరారు. ఈ ఆత్మీయ సమావేశానికి ఇమామ్‌లు, ముస్లిం పెద్దలతోపాటు మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ జలీల్, కౌన్సిలర్లు షేక్ కరిముల్లా, షేక్ సుభాని, షేక్ మస్తాన్, నాగుల్‌మీరా, దస్తగిరి, కోఆప్షన్ మెంబర్ అన్వర్‌బాషా, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పలపాటి జానీలతోపాటు రెండు వేల మందికిపైగా ఇఫ్తార్ విందుకు తరలిరాగా వారందరితో కలిసి అనిల్‌కుమార్ యాదవ్, పీఆర్కే, పీవీఆర్, చలమారెడ్డిలు విందు చేశారు. అదే విధంగా ఆత్మీయ సమావేశంలో మొదటి నుంచి చివరి వరకు నాయకులు ప్రతి ఒక్కరిని పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దగ్గరుండి ఇఫ్తార్ విందును స్వయంగా వడ్డించారు.



ఇఫ్తార్ విందులో నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్, ప్రభుత్వ విప్ పీఆర్కే

ముదిరాజ్‌లు వైఎస్సార్‌సీపీకి అండగా ఉండాలి

ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ నారాయణ, డైరెక్టర్ స్వామి



ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ నారాయణ, డైరెక్టర్ స్వామి, సంఘ నాయకులు

మాచర్లరూరల్: రాష్ట్రంలో ముదిరాజ్‌ల ఆర్థికాభివృద్ధికి బాటలు వేసి బీసీల రాజకీయ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ముదిరాజులంతా అండగా నిలవాలని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ కె.నారాయణ, డైరెక్టర్ ఇ.ఎం.స్వామిలు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పలు గ్రామాలలో వారు పర్యటించి మాట్లాడారు. బడుగు బలహీన వర్గాలకు స్థానిక, నామినేటెడ్ పోస్టులలో 50 శాతంపైగా పదవులు అందించటమే కాకుండా, చట్టసభలలో బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తున్న ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ అని, మొట్టమొదటిసారిగా ముదిరాజులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత జగనన్నదేనన్నారు. ముదిరాజుల రాజకీయ ఎదుగుదలకు బలమైన నాయకత్వాన్ని తయారు చేస్తున్న జగనన్నకు మనమందరం అండగా ఉండి మరోసారి వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తెచ్చుకునేందుకు కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లెబోయిన రాజు, జిల్లా అధ్యక్షుడు సాంబశివరావు, రాష్ట్ర కోశాధికారి బాలబోయిన పాపారావు, మాజీ కౌన్సిలర్ తాళ్ల కొండలు, సంఘ నాయకులు రెబ్బలపల్లి సాయి, ఎం.గురుప్రసాద్, పోతురాజు వెంకటేశ్వర్లు, బొడ్డు నరసింహారావు, బండారు చెన్నయ్య, మస్తాన్‌రావు, గాలం కొండలు ఉన్నారు.

రేషన్ బండిని అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోండి

మాచర్లరూరల్: పేద ప్రజలకు రేషన్ అందించకుండా రేషన్ బండిని అడ్డుకొని ఆపరేటర్‌పై దౌర్జన్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రాయవరం గ్రామానికి చెందిన రేషన్ బండి ఆపరేటర్ తహసీల్దార్ మంజునాథరెడ్డికి సోమవారం ఫిర్యాదు చేశాడు. గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు భీమా కృష్ణమూర్తి అనే వ్యక్తి రేషన్ పంపిణీ చేస్తున్న వాహనానికి అడ్డు తగిలి గ్రామంలో బియ్యం పంపిణీ చేయటానికి వీలు లేదంటూ ఆపరేటర్‌పై దౌర్జన్యానికి పాల్పడటమే కాకుండా నా మాట కాదని వాహనాన్ని ఊళ్లో తిప్పితే తగలబెడతానంటూ దౌర్జన్యానికి పాల్పడ్డట్లు రేషన్ డీలర్ ఉప్పుతోళ్ల వెంకటనారాయణ, వెంకటేశ్వర్లు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. పంపిణీలో ఏవైనా లోటుపాట్లుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయండని, మాపై దౌర్జన్యం చేయటం తగదంటూ ఎంత చెప్పినా వినకుండా వచ్చేది మా టీడీపీ ప్రభుత్వం, మీ సంగతి చెబుతాం, ఒక్కడు కూడా ఊళ్లో ఉండడంటూ.. దుర్భాషలాడుతూ దౌర్జన్యానికి పాల్పడినట్లు వారు చెప్పారు. పలు కేసులలో నిందితుడు, రౌడీషీటర్ కావటంతో తాము భయాందోళనలకు గురవుతున్నామని, తగు రక్షణ కల్పించాలంటూ చిలమకూరి వెంకటేశ్వరరెడ్డి, పి.ప్రవీణ్, మట్టా వెంకటేశ్వర్లు, అచ్చిరెడ్డి, వెంకటనర్సయ్య తదితరులు కోరారు.

దుమ్ముతో ప్రజల అవస్థలు

కారెంపూడి: రోడ్డు నిర్మాణంలో జరుగుతున్న జాప్యంతో కారెంపూడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు వెళ్తున్నప్పుడు రోడ్డుపై లేస్తున్న దుమ్ముతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారితో పాటు రోడ్డు పక్క ఇళ్లు కూడా దుమ్ము ధూళితో నిండిపోతున్నాయి. ఈ విషయమై ఆర్ అండ్ బీ అధికారులను వివరణ కోరగా సోమవారం నుంచే బీటీ లేయర్ వేయాలని కాంట్రాక్టర్ సంకల్పించారని అయితే మంగళవారం ఉగాది పండుగ కావడంతో పనులకు అంతరాయం కలుగుతుందని పనులు వాయిదా పడినట్లు చెబుతున్నారు. బుధ, గురువారాలలో బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుందన్నారు. నరసరావుపేట-మాచర్ల రహదారిలో కారెంపూడి మండలంలోని నరమాలపాడు గ్రామం నుంచి పేటసన్నెగండ్ల బ్రిడ్జి వరకు 11 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అందులో భాగంగా రోడ్డుపై కంకర, డస్ట్ లేయర్లు పరచారు. రోజులు గడుస్తున్నా బీటీ లేయర్ వేయడంలో జాప్యంతో భారీ వాహనాలు వెళ్లేటప్పుడు లేస్తున్న దుమ్ముతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. త్వరగా రోడ్డు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

వైఎస్సార్‌సీపీలో జనసేన, టీడీపీ కుటుంబాల చేరిక



వైఎస్సార్‌సీపీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: వైఎస్సార్‌సీపీలోకి దాచేపల్లి నగర పంచాయతీలోని 10వ వార్డుకి చెందిన టీడీపీ, జనసేన పార్టీకి చెందిన నాయకులు ఆయా పార్టీలపై విసుగు చెంది వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి పాలన నచ్చి ఎంతో మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలియజేశారు. పార్టీలోకి చేరిన వారిలో కొప్పుల సైదారావు, కొప్పుల రమణ, హరిదాసు రామారావు, హరిదాసు బాబు, హరిదాసు వెంకటేశ్వర్లు, గాజుల విజయ్, కాసుకొల్లు పూర్ణలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి మున్సిపల్ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన పలువురు

పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో 24వ వార్డుకు చెందిన బత్తుల నాగిరెడ్డి ఆధ్వర్యంలో పలు కుటుంబాలకు చెందిన వారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మహ్మద్ జాని, కరాలపాటి జాని, షేక్ సదా, అంజినాయుడు, షేక్ సుభాని, ఖాశీం, ఇమామ్ షా, షేక్ జాని, షేక్ షరీఫ్, బాజి, మాబుల, దరియాబి, ఓమీలా, గ్రీన్ ల్యాండ్ జాని, రెడ్డిగూడెం నాగుల్ మీరా తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు బత్తుల నాగిరెడ్డి, అన్నెం బంగారురెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, ఎంపీపీ అల్లు సత్యవతి, పిచ్చిరెడ్డి, చింతా సుబ్బారెడ్డి, శివారెడ్డి, కౌన్సిలర్ పసుపులేటి ఆనంద్, మార్కెట్ యార్డు డైరెక్టర్ స్వామి, కొండలు పాల్గొన్నారు.

బడుగు వర్గాల నాయకుడు జగన్

- మళ్లీ గెలిపించండి, మీ కుటుంబాలను అభివృద్ధి చేసుకోండి
- ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



పార్టీలో చేరిన వారిని సాదరంగా ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

మాచర్ల: నియోజకవర్గంలోని మాచర్ల పట్టణంలోని 30వ వార్డు వినాయకునిగుట్ట కాలనీకి చెందిన 30 కుటుంబాల టీడీపీ నాయకులు ఆ పార్టీని వీడి సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంకు భారీ స్థాయిలో తరలివచ్చిన వినాయకునిగుట్ట కాలనీ మహిళలు, యువకులు జగన్‌కు జే జేలు పలుకుతూ తామంతా ఇక నుంచి వైఎస్సార్‌సీపీ వైపే ఉంటామని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ప్రభుత్వంగా పనిచేస్తున్న జగన్‌కు ప్రతి ఒక్కరూ మద్దతు పలుకుతున్నారన్నారు. అందులో భాగంగానే వినాయకునిగుట్టలో ఎస్సీలు అత్యధిక సంఖ్యలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరటం అభినందనీయమన్నారు. పార్టీలో చేరిన 30 కుటుంబాలను అభినందిస్తూ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే రోజులలో పార్టీ ప్రతి ఒక్కరికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని పీఆర్కే చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, కౌన్సిలర్లు వేల్పుల గురవయ్య, మందా సంతోష్, అల్లి జీవన్, జిల్లా ఎస్సీ విభాగ నాయకుడు బొంగురు, కందుకూరి రత్నరాజు, కంభంపాటి మోషే, రాష్ట్ర యువజన విభాగ కార్యవర్గ సభ్యుడు ఉమామహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు తోడుగా నడవాలని...



రాజీనామా పత్రాలతో వలంటీర్లు



ఎంపీడీవో శ్రీనివాసరెడ్డితో రాజీనామా చేసిన వలంటీర్లు



ఎంపీడీవోకి రాజీనామా సమర్పిస్తున్న తంగెడ వలంటీర్లు



ఎంపీడీవోకు రాజీనామా పత్రం అందజేస్తున్న వలంటీర్ లక్ష్మి

కారెంపూడి: మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన 18 మంది గ్రామ వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. వారంతా మండల పరిషత్ కార్యాలయానికి తరలివచ్చి తమ రాజీనామాలను ఎంపీడీవో జి.శ్రీనివాసరెడ్డికి అందించారు. అదే విధంగా నరమాలపాడు గ్రామ శివారు వైకుంఠపురంకు చెందిన నలుగురు వలంటీర్లు కూడా సోమవారం రాజీనామా చేశారు. తమ రాజీనామాలను ఎంపీడీవో శ్రీనివాసరెడ్డికి సోమవారం అందించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వలంటీర్ బాధ్యతలు అప్పగించి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించారని పేర్కొన్నారు. ఇకపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తోడుగా నడవాలని సంకల్పించి రాజీనామా చేశామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

దాచేపల్లి : మండలంలోని తంగెడ గ్రామానికి చెందిన వలంటీర్లు చల్లగుండ్ల నవీన్, తండా బాజీలు సోమవారం రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాలను ఎంపీడీవో వెంకటనారాయణమ్మకి అందజేశారు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తున్న వలంటీర్ల పట్ల చంద్రబాబు, ప్రతిపక్ష పార్టీలు కుట్రలు చేస్తున్నాయని, వలంటీర్ల పనితీరుని ప్రజలు మెచ్చుకుంటుంటే తట్టుకోలేని ప్రతిపక్షాలు అనవసరమైన రాద్ధాంతం చేస్తున్నాయని వలంటీర్లు నవీన్, బాజీ అన్నారు. వలంటీర్లుగా రాజీనామా చేసి జగనన్న సైనికుల్లా సమర్థవంతంగా పనిచేస్తామని, జగనన్నని మరోసారి సీఎం చేసేందుకు కష్టపడతామని వారు చెప్పారు.

32 మంది వలంటీర్లు రాజీనామా

పిడుగురాళ్లరూరల్: మండలంలోని తుమ్మలచెరువు గ్రామానికి చెందిన 32 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు రాజీనామా పత్రాన్ని సచివాలయ ఉద్యోగలకు అందజేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందించే సంక్షేమ పథకాలను పేదలకు అందించలేకపోతున్నామని, అదేవిధంగా పింఛన్ పంపిణీలో కూడా మేము భాగస్వాములు కాలేకపోయామని అందుకే రాజీనామా చేస్తున్నట్లు వారు తెలియజేశారు.

ముగ్గురు వలంటీర్ల రాజీనామా

దుర్గి: మండలంలోని పలు సచివాలయాలకు చెందిన ముగ్గురు వలంటీర్లు సోమవారం రాజీనామా పత్రాలను ఎంపీడీవో జీఎల్ఎన్ గుప్తాకు అందజేశారు. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కక్షపూరితంగా కోర్టులను అడ్డు పెట్టుకుని తమ సేవలను నిలిపివేసిన కారణంగా నిరసన తెలియజేస్తూ రాజీనామ చేసినట్లు వలంటీర్లు తెలిపారు. దుర్గి-1 సచివాలయం నుంచి కందుకూరు లక్ష్మి, ధర్మవరం సచివాలయం నుంచి జి.హనిమి రెడ్డి, నాగేండ్ల జ్యోతిలు ఉన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తమకు ఉపాధి కల్పించడంతో పాటు పేద ప్రజలకు సేవ చేసే భాగ్యం అందించారని తెలిపారు. నేడు తమ సేవలకు ఆటంకం కల్పిస్తూ కొన్ని అరాచక శక్తులు అడ్డంకులు సృష్టించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అండగా తాము అందించిన సేవలను ప్రజలకు వివరిస్తూ మరలా జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించేందుకు కృషి చేయనున్నట్లు వారు వెల్లడించారు.

నేడు పంచాంగ శ్రవణం

రెంటచింతల: తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ పురస్కరించుకుని స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవస్థానం చైర్మన్ కట్టమూరి వెంకట నాగేశ్వరరావు సోమవారం తెలిపారు. సాయంత్రం 5 గంటలకు సాగి విశ్వేశ్వరరావు మాస్టర్ గారిచే పంచాంగ శ్రవణం ఉంటుందన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

జగన్ ప్రభుత్వం రైతు రాజ్యం


జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి

విజయపురిసౌత్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతు రాజ్యమని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మాతాసరోవర్ రిసార్ట్స్‌లో విలేకర్లతో మాట్లాడారు. మాచర్ల నియోజకవర్గంలో 56,800 మంది రైతులు ఉండగా 47,649 మంది రైతులకు రూ.205 కోట్ల రైతు భరోసా, 12,546 మందికి రూ.12.63 కోట్ల సున్నా వడ్డీ రుణాలు, 23,712 మందికి ఉచిత పంటల బీమా కింద రూ.21 కోట్లు ప్రభుత్వం అందించిందన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ కింద 2,187 మందికి రూ.2.16 కోట్లు, 66 ట్రాక్టర్లు, 2 హార్వెస్టర్లు కలిపి రూ.8 కోట్లు, రూ.80 కోట్లతో 2వేల బోర్లు వేయడం జరిగిందన్నారు. అలాగే మాచర్లలో రూ.70 లక్షలతో అగ్రి టెస్టింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేయటంతో పాటు నియోజకవర్గంలో 42 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పలు సంక్షేమ పథకాలు అందించి వారి అభివృద్ధికి తోడ్పడుతున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపించటంతో పాటు ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి(పెద్దబ్బాయి), మాచర్ల వైస్ ఎంపీపీ పోతిరెడ్డి కోటిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శేరెడ్డి వీరారెడ్డి పాల్గొన్నారు.


అక్రమ మద్యం కలిగి ఉంటే చర్యలు తప్పవు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ వెంకట రమణ

గురజాల : అక్రమ మద్యం కలిగి ఉంటే ఎంతటి వారైనా చర్యలు తప్పవని (సెబ్)ఎక్సైజ్ సీఐ వెంకట రమణ సూచించారు. స్థానిక సెబ్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, ఎన్‌ఫోర్సుమెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ నరసరావుపేట వారి ఆదేశాల మేరకు అందిన సమాచారం మేరకు దాచేపల్లి మండలంలోని భట్రుపాలెం గ్రామంలో బాణావత్ సూజాత అనే మహిళకు 375 మిల్లీ లీటర్లు గల 48 బాటిళ్లు, 180 మిల్లీ లీటర్లు గల 48 బాటిళ్లు ఇస్తుండగా దాడులు నిర్వహించారు. పోలీస్ వారిని చూసి ద్విచక్రవాహనం, మద్యం బాటిళ్లు అక్కడే వదిలిపెట్టి పరారయ్యాడు. మహిళ బాణావత్ సూజాతను అరెస్టు చేసి విచారించగా విచారణలో తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలం తలమేట్ తండాకు చెందిన భుక్యా శివనాయక్‌గా తేలినట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని నాటుసారా, తెలంగాణ మద్యం కలిగిన వారిపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. ఎవరి వద్దనైనా అక్రమంగా నాటుసారా, తెలంగాణ మద్యం కలిగి ఉంటే 8555966363 నంబరుకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

కత్తితో అత్తను పొడిచిన అల్లుడు



చికిత్స పొందుతున్న ఫైజున్నీసా

పిడుగురాళ్ల: భార్యాభర్తల మధ్య గొడవ నేపథ్యంలో భార్యను కత్తితో పొడవబోతుండగా అడ్డొచ్చిన అత్త కడుపులో అల్లుడు పొడిచిన ఘటన పిడుగురాళ్ల పట్టణంలోని రైల్వే స్టేషన్‌రోడ్డులో సోమవారం జరిగింది. వివరాల మేరకు... పట్టణానికి చెందిన ఓ ప్రైవేటు స్కూల్‌లో కరాటే మాస్టర్‌గా పని చేస్తున్న సయ్యద్ మసూద్‌కు పిడుగురాళ్ల పట్టణానికి చెందిన కట్టెల అడితి సెంటర్‌లో నివాసం ఉండే సాదిదతో ఆరేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు ఆడ పిల్లలు. మగ పిల్లవాడు కావాలని మరో వివాహం చేసుకుంటానని మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని భార్య తెలియజేసింది. ఈ క్రమంలోనే 10 రోజుల క్రితం సాదిద, సాదిద తల్లిదండ్రులు ఫైజున్నీసా, బాజీలు, బంధువులు మసూద్ ఇంటి వద్ద ఆందోళన నిర్వహించారు. దీంతో పెద్ద మనుషుల సమక్షంలో భార్యాభర్తలను కలిపారు. అయితే భర్త మసూద్ ప్రవర్తనలో మార్పు రాకపోయేసరికి సాదిద తల్లిదండ్రులకు తెలియజేసింది. ఈ క్రమంలో అత్తమామలు ఫైజున్నీసా, బాజీలు వచ్చి ప్రశ్నించగా నా ఇంటి వద్దకు ఎందుకు వచ్చారని గొడవ పడ్డాడు. దీంతో భార్యపై కత్తితో దాడి చేయబోతుండగా అత్త ఫైజున్నీసా అడ్డు రావటంతో కడుపులో కత్తితో పొడిచాడు. వెంటనే ఫైజున్నీసాను పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించి, మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ విషయమై పట్టణ సీఐను వివరణ కోరగా ఇంత వరకు ఎలాంటి కేసు నమోదు కాలేదని తెలియజేశారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ అడ్మిషన్స్ FAST TRACK: (ఇంటర్/ డిగ్రీ/ డిప్లొమా /బీటెక్ ఫెయిల్) ఇండియా/UK/ USA/ యూరోప్‌లో MS / MBA / MBBS / LLB / PG / PHD / ఫార్మసీ/నర్సింగ్ చేసే అవకాశం. 7893080835

ADMISSIONS

■ M.S.M ఇంటర్మీడియట్ జూనియర్ కాలేజ్ అమరావతిరోడ్డు గోరంట్ల, గుంటూరు ల్యాబ్ టెక్నీషియన్, నర్సింగ్, అగ్రికల్చర్, వెటర్నరీ కోర్సులకు అడ్మిషన్స్ జరుగుతుంది. హాస్టల్ కలదు. 7386706839

REAL ESTATE

■ మార్కాపురం - హైదరాబాద్ హైవేకి దగ్గర్లో నవ్య సాయి ప్రాజెక్ట్స్ 22 సెంట్లు (1065 గ॥) 100 ఎర్ర చందనం మొక్కలతో కేవలం గ॥ 750/- లకే. వెంటనే సంప్ర॥ 9676350822

LAND FOR SALE

■ బాపట్ల ఇంజనీరింగ్ కాలేజి వెనుక బైపాస్‌కి దగ్గరలో 52 సెంట్ల స్థలం ఒకే Bit అమ్మబడును. సంప్ర: ఆర్.సి.రెడ్డి. 9885234290, 7842866538

PLOT FOR SALE

■ గుంటూరు, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో అమ్మకానికి ప్లాట్లు. 1) తాడికొండ మండలం, దామరపల్లి శివారు, పణిదరం గ్రామ పంచాయతీలో 280 Sq yrds. & 2) పెదపలకలూరు గ్రామ శివారు వద్ద 646 Sq yrds, గోర్లవారిపాలెం పంచాయతీ. సంప్ర: 9441487370 (డైరెక్ట్ ఓనర్)

LEASE

■ ఏటుకూరు - ప్రత్తిపాడురోడ్‌లో కాలిని దెవలప్స్ వెండర్ ముందు మెయిన్‌రోడ్ ప్రక్కన 2 ఎకరాల స్థలం నర్సరీకి లీజుకు కలదు. నీటి సౌకర్యం కలదు. 8886320128, 9441044729

TOLET

■ పట్టాభిపురం మెయిన్‌రోడ్ కాంచన టవర్స్ ఫ్లాట్ నెం -13, SFT 900, ఆఫీసుకు గాని, హస్పిటల్స్‌కుగాని, స్టాక్ పాయింట్స్‌కు అద్దెకుఇవ్వబడును.సంప్ర॥ 8309807379

గుంటూరు NGGO కాలనీ నందు 2 BHK-2 Nos / One Shop - హాస్టలు / ఆఫీసు / రెసిడెన్సీ కొరకు అద్దెకు కలదు. ✆ 98662 85503

TOLET COMMERCIAL

■ కమర్షియల్ రెంట్‌కు కలదు. క్లినిక్, ల్యాబ్, X-Ray & ఫిజియోథెరపి అనువైన బిల్డింగ్ కలదు. కొత్తపేట లోని అశ్విని నర్సింగ్ హోమ్ వద్ద 2000చ॥గ॥ గ్రౌండ్ ఫ్లోర్ నందు కలదు. ఇరువైపుల రోడ్ సౌకర్యం కలదు. సంప్ర॥ 9441065474

SERVICES

చెదల నివారణ

■ చెదపురుగులు, బొద్దింకల నివారణ 5సం॥ గ్యారంటీ AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్ పట్నంబజార్, గుంటూరు. 8978672824, 9848131213

MARRIAGE SERVICES

■ క్రైస్తవ, హిందూ, మాలల వివాహ పరిచయ వేదిక 13-04-2024, శనివారం ఉ. 10 గం నుండి మ. 2 గం. వరకు, సెయింట్ మాథ్యూస్ లూథరన్ చర్చి (వెస్ట్ పారిష్) హిందూ కాలేజి వెనుక, గుంటూరు. ✆ 94405 45049

HEALTH CARE

■ రవి కార్డియాక్ & డయాబెటిక్ కేర్ సెంటర్, పాన్నూరు. గుండెనొప్పి, ఆయాసము, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ కోవిడ్ జ్వరములు, పురుగు మందు, కాన్పులు, స్త్రీల సమస్యలకు శీఘ్ర నొప్పులు అన్ని మెడికల్ ఎమర్జెన్సీలకు ICU, వెంటిలేటర్లు, ECHO, అంబులెన్స్ ఫార్మసి 24/7. స్పెషాలిటి మరియు సూపర్ స్పెషాలిటి డాక్టర్ల పర్యవేక్షణలో డా॥నల్లమోతు రూత్‌రాణి. 7207370180

ఆయుర్వేదం

■ లివర్ శిరోసిస్, లివర్ సమస్యలు సెక్స్ సమస్యలకు ఊరపిచ్చుక లేహ్యం కలదు. మోకాళ్ళ నొప్పులకు మా వద్ద ఆయుర్వేద మందులు కలవు. సం॥ 9908108417

WANTED

■ శ్రీమంతుల ఇళ్ళలో పనిచేయుటకు వర్కర్స్ & ANM, GNM అభ్యర్థులు కావలెను. జీతం॥ 13k-18k భో+రూము ఉచితం.HH హోమ్‌కేర్ సర్వీసెస్. ✆ 9154802910, 9154802911

■ గుంటూరు లక్ష్మీపురం మెయిన్‌రోడ్ నందు బొటిక్‌లో పనిచేయుటకు లేడి టైలర్ కావలెను. 8187831271

■ మహిళలకు గోల్డెన్ ఛాన్స్ వంజాల్ నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్‌లో ఇన్సూరెన్స్, డిస్ట్రిబ్యూషన్, సేల్స్ మేనేజర్స్ కావలెను. P/T వర్క్ ఫ్రమ్ హోమ్ స్త్రీ/పు జీతం+INC+కమీషన్ ఆన్‌రోల్‌జాబ్. 9949839400

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైమ్ మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500 rs. మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సాప్ చేయగలరు. 9502615217, 9059663584

■ బ్యాంక్ అనుబంధ సంస్థకు Rtd, VRS, స్టేట్, సెంట్రల్ ఎంప్లాయిస్, గృహిణులు, టీచర్స్,రియల్ ఎస్టేట్ వారు కావలెను. వ॥ 35-45సం॥,ఆ॥ఇంటర్. 9515980476

■ గుంటూరు బ్రాడీపేటలోని ప్రముఖ ఆఫీస్ నందు పనిచేయుటకు తెలుగు/ఇంగ్లీష్ టైపింగ్ వచ్చిన కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అ॥ఇంటర్-డిగ్రీ,జీ:12000 ✆9246485998, 9398556882

■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు రిటైర్డ్ ఉద్యోగులు LIC ఏజెంట్, వాలంటీర్లు, అంగన్ వాడీలు, డ్వాక్రా యానిమేటర్స్‌కు ప్రాధాన్యత ఇవ్వబడును. 2/8 బ్రాడీపేట. 9676123463

■ MMSPU, మంగళగిరి నందు ప్రాజెక్ట్ మేనేజర్ & అకౌంటెంట్ (MEA) కావలెను. HIV AIDS పై అవగాహన ఉండాలి. సంప్ర: maruthimahila society3155@gmail.com Cont: 9573939766

■ వెంచర్ లేఅవుట్‌లో డెవలప్‌మెంట్ చేయుటకు రోడ్లు, డ్రైనేజ్ అనుభవం గల సివిల్ ఇంజనీర్, అసిస్టెంట్ కావలెను. గిరిధారి బిల్డర్స్, సాయివిల్లా అపార్ట్‌మెంట్, SBI ప్రక్కన, చుట్టుగుంట, గుంటూరు. సంప్ర: 9345666955

■ సీనియర్ అకౌంటెంట్ ట్యాలి తెలిసి కంప్యూటర్ నాలెడ్జ్ అనుభవం గల అకౌంటెంట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 8886320128, 9441044729

■ ప్రియమైన మార్కెటింగ్ మిత్రులారా! గుంటూరులో నూతనంగా ప్రారంభించిన శ్రీస్వర్ణధామ్ ప్రాపర్టీస్&ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఎర్రచందనం ఫామ్ లాండ్స్ (పొదిలి దగ్గర కుచిపూడిలో) మార్కెటింగ్ చేయుటకు ఆసక్తి గలవారు సంప్రదించండి. మంచి కమీషన్, అనేకరకాల ఇన్సెంటివ్స్ కలవు. 8367587799

■ Wanted well experienced teachers for all the subjects from KG to X including PET, IIT non-teaching staff ✆ 6305028254

■ వరలక్ష్మి హౌసింగ్ ప్రై.లిమిటెడ్ నందు పనిచేయుటకు 5సం॥ల అనుభవం గల Sr Accountant, సివిల్ ఇంజనీర్ (B.Tech), రిసెప్షనిస్ట్ కావలెను. అడ్రస్: ఇన్నర్‌రింగ్ రోడ్‌లోని చిల్లీస్ రెస్టారెంట్ వెనుక, ఆర్‌టిఓ ఆఫీస్‌రోడ్, గుంటూరు. ✆ 7649929999

■ Wanted Superwisers. Age : 40 Yrs and English Teachers Age : 45 Yrs. Work Location : India & Abroad. Contact ✆ 91210 57233

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520,89197 39694.

■ మా హోమ్‌లోనే ఉండి పనిచేయుటకు సూపర్‌వైజర్స్ (డిగ్రీ), వంటమనుషులు (ఆడ/మగ) కావలెను. వ : 20-50, వచ్చి కలవవలసినది, Tanmayee ఓల్డేజ్ హోమ్, YSR సర్కిల్ వద్ద, ఇన్నర్ రింగ్ రోడ్, పైపుల రోడ్, విజయవాడ

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4 లైన్లు) ప్రతి అదనపు లైను రూ. 100/- మాత్రమే ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం ప్రతి ప్రకటనకు G.S.T. 5% అదనం
గుంటూరు 7075167541 7075167663

గమనిక: సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరుతున్నాం. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
90100 01840 (పిడుగురాళ్ళ)
97053 46588 (మాచర్ల)
Office mail : sakshigntadvt@gmail.com